# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 542 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం05 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# 59వేల ఉద్యోగాలు భర్తీ చేశాం...




ప్రజా గొంతుక డెస్క్ నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్‌లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందజేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.



## ఉత్తమ విద్యావ్యవస్థ కోసం కొత్త పాలసీ..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధానపత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి%ొ% విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు.క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దంపట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

# సన్నబియ్యం పంపిణీలో తేడా జరిగితే కఠిన చర్యలు

ప్రజా గొంతుక డెస్క్ సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు.దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.






## రాష్ట్రంలో విధ్వంస పాలన

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన జరుగుతున్నదని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. నెమళ్ళు అరుస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని, లేళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్న చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చెట్లను నరికి ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారంటూ కంచ గచ్చిబౌలిలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. దాశరథి శత ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ జాగృతి రూపొందించిన ‘ఆ చల్లని సముద్ర గర్భం’ దృశ్యగీతాన్ని శుక్రవారం నగరంలో సహచర ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ%ొ%కెసిఆర్ హయాంలో తెలంగాణలో 7.7 శాతం అడవులు పెరిగాయనీ, ఇప్పుడు రాష్ట్రంలో చెట్లను పీకేసే పరిపాలన సాగుతున్నదని తెలిపారు. ఈ ప్రకృతి విధ్వంసానికి వ్యతిరేకంగా తెలంగాణ నేలమీద మరో ఉద్యమం జరుగుతున్నదని, ఈ ఉద్యమంలో ప్రజలంతా, విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



## సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే

## జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన షర్మిల..

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి వైఎస్ జగన్ పై మండిపడ్డారు. జగన్ గత పాలనతో ఏపీ అంతా అస్తవ్యస్తంగా మారిపోయిందన్నారుసొంత వాళ్లకు న్యాయంచేయలేని జగన్, మిగత ప్రజలకు ఏంచేస్తాడని మండిపడ్డారు. గతంలో సరస్వతి షేర్ల విషయంలో గిఫ్ట్ డీడ్ రాసి.. తన తల్లి విజయమ్మకు ఇచ్చాడన్నారు. కానీ అదే గిఫ్ట్ మరల తిరిగి ఇచ్చేయాలని కూడా కోర్టులో కేసులు వేశారన్నారు. తన పిల్లలకు రావాల్సిన ఆస్తి ఏది కూడా రాకుండా చేశాడని చెప్పుకొచ్చింది.వైఎస్ జగన్ కన్న తల్లిపై కేసు పెట్టిన నీచుడని మండిపడింది. మేనమామను తల్లితర్వాత తల్లిలాంటి వాడు అంటారని.. అలాంటి వ్యక్తి ఈరోజు తన ఇద్దరు పిల్లలకు కూడా మోసం చేశాడని కూడా వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

సన్న బియ్యం పంపిణీ చేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి
వలిగొండ ఏప్రిల్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం ఆరూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ బండారి నరసింహారెడ్డి సుక్క ముత్యాలు జినుకల. దానయ్య చెన్నయ్య పోలె పాక. నరసింహ కసిరబోయిన లింగయ్య పోలేపాక యాదయ్య కొడితాల .కరుణాకర్ బండి రవి పిట్టల సుధాకర్ అనంత చారి బాలశంకర్ రెబ్బ సత్యనారాయణ వేముల ఎట్టయ్య పూలపాక స్వామి ఎర్రసైగౌడ్ సంజీవ మర్రి ముత్యాలు బుర్ర శ్రీశైలం పాక నరసింహ రేషన్ డీలర్లు కాదరి శ్రీను పురమ అండా లు. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శి నవనీత

వలిగొండ ఏప్రిల్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి

పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే సన్న బియ్యం పంపిణీ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నవనీత శుక్రవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా నవనీత మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని పేద ప్రజల.కడుపునింపాలనే ఉద్దేశంతో పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు మరణించిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

-బి.ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట రాములు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లాలోని నిన్న కురిసిన అకాల వర్షానికి నిరుపేద కుటుంబాలు, పశువులు మరణించాయి ఈ విపత్తుని జాతీయ విపత్తుగా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 10 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అలాగే వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని అలాగే చనిపోయిన పశువులకు, పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో మా ప్రభుత్వం చాలా కుటుంబాలకు న్యాయం చేశారని అలాగే ఇప్పుడు కూడా ఆ విధమైన ఆలోచన చేసి సత్వరమే విచారణ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు .

# గాంధీ,అంబేద్కర్ సిద్ధాంతాలను కొనసాగించే సమయం వచ్చింది.

అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 4 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జీఎస్సార్ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శుక్రవారం మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని గ్రామంలోని రైస్ మిల్లు నుండి అంబేద్కర్ కూడలి వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అక్కడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షులు సాదు నాగరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు చల్లా చక్రపాణి, బోనపల్లి రఘుపతి రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక ఏప్రిల్ 4 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






పాలనలో భాగస్వామ్యం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నూతనంగా నిర్మించిన అఖిల భారత యాదవ సంఘ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , యాదవ సంఘం నాయకులతో కలిసి అఖిల భారత యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన కులవృత్తులకు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్దపీట దక్కుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాజకీయంగా, సామాజికంగా తెలంగాణలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో కూడా సుచిత స్థానం కల్పిస్తాం అని అన్నారు.చరిత్రలో ఎన్నడూలేని విధంగా యాదవుల్లో ఎంపీగా,ఎమ్మెల్సీగా,ఎంపీపీలు , రాజకీయ అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.యువత తలరాతను మార్చే పథకం రాజీవ్ యువ వికాసం.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేసే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం రూపకల్పన చేశాం.స్వయం ఉపాధి పథకాలకు ఒకటేసారి రూ. 6వేల కోట్లు కేటాయించిన ఘనత ప్రజా ప్రభుత్వానిది,రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పవిత్రమైన శాసనసభ నుంచి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించుకోవడం గర్వంగా, సంతోషంగా ఉంది నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం అధ్యక్షుడు,కమిటీ సభ్యులందరికీ శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,యాదవ సంఘ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, %ఖాజం% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,%దీజీ% రాష్ట్ర నాయకులు కాశని వేంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీలు జాని యాదవ్,మేకల శ్రీనివాస్ యాదవ్,బిక్కు నాయక్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, యాదవ సంఘం దేవరకొండ పట్టణ అధ్యక్షులు నల్లగాసు విజయ కుమార్,యాదవ సంఘం నాయకులు నూడంగి గోవర్ధన్, సుధాకర్ యాదవ్,%వాం% యాదవ్, పరమేశ్ యాదవ్,నక్క వెంకటేష్ యాదవ్, జంగిడి నర్సింహా, శిరందాస్ కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య యాదవ్, దాసరి రాజు యాదవ్,యాదవ సంఘం నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాక్స్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పురస్కరించుకొని ప్రధాని మోడీకి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దన్ సింగ్ ఆధ్వర్యంలో పార్లమెంటులో వక్స్ బోర్డు బిల్లు పాసైన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసినారు అనంతరం దన్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లు ఆమోద పొందడం మంచి శుభ పరిణామం అని ఈ ఆమోద బిల్లులో మద్దతు పాల్గొన్న ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారుదశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత లోపించింది అన్నారు ఇది ముస్లిం మహిళలు పేదల పై తీవ్ర ప్రభావం చూపిందన్నారు ఇకపై ఈ పరిస్థితి మారుతుందని స్పష్టం చేశారు ప్రతి పౌరుడు గౌరవానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు 39 లక్షల ఎకరాల భూమి 2013లో కాంగ్రెస్ దిగిపోతూ చేసిన ఈ సవరణ కారణంగా 21 లక్షల ఎకరాల భూమికు వచ్చి చేరింది మైనార్టీ బుజ్జగింపులు రాజకీయంతో దేశాన్ని ఇచ్చిన చేసిన చేయాలని చూసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారుభారతదేశంలోని హిందువులు ప్రతి పౌరుడు ఇకపై హిందువులకు సపోర్ట్ చేస్తున్న భారతీయ జనతా పార్టీకి సపోర్ట్ చేస్తూ వారికి ఓటేసి తెలంగాణలో బిజెపి ముఖ్యమంత్రి అయ్యే విధంగా చూడాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరు ముళ్ళ పోచంమాజీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర చారి.బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి. బిజెపి మాజీ పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్. బిజెపి మాజీ పట్టణ కార్యదర్శి ఓరుగంటి సాయికృష్ణ. బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్. పట్టణ నాయకులు మోత్కూరు దేవేందర్. మామిడాల రాజయ్య .హనుమండ్ల సత్యనారాయణ. శెట్టి రమేష్. తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠ మహొత్సవ

ప్రజా గొంతుక ఏప్రిల్ 4 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్పట్టణ పరిధిలోని మద్దేలమ్మ ఆలయంలో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠ మహొత్సవలి కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి కలిసి పాల్గొని, అమ్మవారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ శ్రీ మైసమ్మ తల్లి అమ్మవారిని ప్రార్థించడం జరిగింది.కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,పట్టణ కౌన్సిలర్లు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యాదవ సంఘ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రజా ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకం

మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం మందపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్న ప్రజలుసన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ మందపల్లి. చాపల బండ. మధిర. అడివి రంగాపురం గ్రామాల్లో ప్రారంభించారు కార్యక్రమంలో దుగ్గొండి ఎమ్మార్వో మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్షులు ఏరెళ్ల బాబు మార్కెట్ డైరెక్టర్ దంజ్య నాయక్ . ఇ%శీ%గే రామారావు గారు,క్లస్టర్ ఇంచార్జి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,నర్సంపేట బ్లాక్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ,భరత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది.ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు.

కుల్కచర్ల,ప్రజాగొంతుక,(ఘంటసాల పెంటయ్య) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామం హరిజన వాడాలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఆర్జిఎస్ ఎస్సి సబ్ ప్లాన్ నిధుల క్రింద 5 లక్షల రూపాయలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు,మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుకలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యలో ప్రతి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి హరిజన వాడ వాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం, వేముల రాములు,దాసరి ఆంజనేయులు,బ్యాగరి శీను,భీంభాస్కర్,ఆర్.వెంకట్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# వర్షం బీభత్సం వల్ల పంట నష్టం

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల మండలంలో కొండపల్లి గ్రామంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి బొప్పాయి, పుచ్చకాయ, వరి, మిరప పంటలు భారీగా దెబ్బతిన్నాయి. పది రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో వర్షం కురవడంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొండపల్లి గ్రామంలో సుమారు బొప్పాయి పంట 30 ఎకరాల్లో నెలవాలై. గ్రామానికి చెందిన నరసింహులు, దామోదర్ సుంకన్న, జగదీష్ తదితర రైతులకు చెందిన బొప్పాయి మిరప పుచ్చకాయ పంటలుదెబ్బతిన్నాయి.నష్టపోయినరైతులనుప్రభుత్వంఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. సుమారు కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు.

# వీబీజీ గ్లోబల్ ప్రెసిడెంట్ గా కొమురవెల్లి మారుతినియామకం

ప్రజాగొంతుక: దిల్సుకనగర్



వ్యాపార నెట్వర్కింగ్ గ్రూపు లలో అగ్రగామిగా ఉన్న వాసవి బిజినెస్ గ్రూప్ (వీబిజీ) కో ఫౌండర్ గా, గ్లోబల్ ప్రెసిడెంట్ గా కొమురవెల్లి మారుతిని నియమించారు. గురువారం సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన విబీజీ ఆరో వార్షికోత్సవం లో ఈమేరకు వీబీజీ ఫౌండర్ టీఎస్వీ ప్రసాద, ఫౌండర్ మడిపడి రాజు ప్రకటించారు. కో ఫౌండర్స్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ గా ఊక సతీష్, సెక్రటరీ గా సంతోష్, ట్రెజరర్ గా సుమన్ ను నియమించారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

# పచ్చర్ల గ్రామంలో చలి వేంద్రం ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా రాజోలిమండల పచ్చర్ల గ్రామంలో నేడు వేసవికాలం సందర్భంగా అన్ని దానాల కన్నా నీటి దానం మిన్న అని భావించి మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి ప్రారంభించారు. వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# నూతనవివాహావేడుకకుహాజరైన.

బిఆర్ఎస్ జిల్లా నాయకుడుబాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్ నందు యు. వర్షిని వెడ్స్ వెంకట్ల వివాహ వేడుకకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలువేసి,ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత్వం చాటిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం నాయకుడే సేవకుడై ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన దేవుడు మన ప్రియతమ నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే అయినా తన ప్రవృత్తిని దైవంగా భావించి మంత్రి పర్యటనలో ఒక అసౌకర్యానికి గురైన ఒక పార్టీ నాయకుడిని కాపాడిన ప్రజా నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇలానే పలు సందర్భాల్లో రాజకీయాలే కాదు ప్రజా సేవే ముఖ్యం అనుకుని తన భ్రాతృత్వం చాటిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



# శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

శ్రీరామనవమి తర్వాత రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రైతులవిషయంలో అధికారులు ఆలసత్వం వహించొద్దని ఆదేశించారు .మిల్లర్లపై చర్యలు తప్పవని ఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా అరకిలో ధాన్యం తరుగు తీసిన కేసులు పెడతామన్నారు. రూ:20,609కోట్ల రుణమాఫీ చేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బిఎండ్‌బిబి

# వాహనదారులు అందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి.ఎస్ఐ నాగ బిక్షం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాహనదారులు అందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని బూర్గంపాడు అదనపు ఎస్ఐ నాగ బిక్షం అన్నారు. గురువారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక ప్రధాన రహదారిపై అదనపు ఎస్ఐ నాగబిక్షం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని అన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో పట్టుబడితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు తమ తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వరాదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రుల పైన సైతం చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

# శ్రీరామ నవమి ఏర్పాట్లు,కరకట్ట పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



శ్రీరామ నవమి ఏర్పాట్లు, కరకట్ట పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం కూనవరం రోడ్డు కరకట్ట పనులు శ్రీరామ నవమి పనులను పరిశీలించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో రెవ్యూ మీటింగ్ పాల్గొని 6వ తారీకు జరిగే శ్రీరామనవమి మరియు 7వ తారీకు జరిగే శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం,రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పొదెం వీరయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్,రామాలయం టెంపుల్ ఈవో యల్.రమాదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కలిపిస్తాం

వరంగల్ జిల్లా ఇన్చార్జి యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, తేజస్వి ప్రకాష్
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎక్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెద్దల్లి తేజస్వి ప్రకాష్ గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు మరియు కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామని అలాగే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు అలాగే యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని గ్రామస్థాయిలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం ద్వారా పాదయాత్రలు చేస్తూ పార్టీ పటిష్టానికి కృషి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ తూర్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ సలీమ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెకరెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అమ్మ రోహిత్, గోర్కంటి నవీన్, పోడేటి వినోద్ కుమార్, వనపర్తి శోభన్, మంద విజయ్, మంద చింటు, దేశి సాయి పటేల్, మామిడాల సాయితేజ, పైండ్ల పవన్, బొల్లం హరీష్, భూక్య తరుణ్, తదితరులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 04 ఏప్రిల్ 2025.







బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, ఈ నెల ఏప్రిల్ 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ,బిఆర్ఎస్ పార్టీ ఆది నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కెసిఆర్ గారినాయకత్వంలో జరుగనున్న రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పెద్ది సుదర్శన్ రెడ్డి ,ములుగు జిల్లా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా నుండి రజతోత్సవ మహాసభకు 15వేల మంది తరలిరావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చడంలో మరియు ప్రభుత్వాన్ని నడపడంలో విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు,రైతులు అందరూ కెసిఆర్ గారి పాలనను మళ్ళీ కోరుకుంటున్నారని, కార్యకర్తలు - నాయకులు కలిసికట్టుగా పనిచేసి మళ్లీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా కోరారు. ములుగు జిల్లాలో పోలీస్ రాజ్యం నడిపిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతు వేధిస్తున్నారని,కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, రాష్ట్ర పార్టీ నాయకత్వం జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదని, రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేద వ్యవసాయ కూలీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసి, మహిళా నాయకులు, యూత్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఏప్రిల్ 04





రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ముందస్తు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆధ్యాత్మిక వేషధారణలో సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాముని జీవితం అందరికీ ఆదర్శమని రామాయణం అందరు విద్యార్థులు చదవదగ్గ గొప్ప మహా కావ్యమని భారతదేశం లోని అన్ని భాషల యందు, అన్ని ప్రాంతాలనందు ఈ కావ్యం ఎంతో ఆదరణీయం, పూజనీయం. 24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశంలో, హిందూ ధర్మం చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకాలు, ఆచారాలపై అనితరమైన ప్రభావం కలిగిఉంది. రామాయణంలో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడింది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని-సేవకులు, మిత్రులు, రాజు-ప్రజలు, భగవంతుడు-భక్తుడు - వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు, ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరిస్తారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యజ్ఞశ్రీ, అనిత, హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీలు పిల్లలు పాల్గొన్నారు.

# బిల్లు ఉపసంహరించుకునే దాకా పోరాటం ఆగదు

ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం జమతె ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు ఎండి ఉస్మాన్ ఖాన్
ప్రజా గొంతుక ఏప్రిల్ 4 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లోక్ సభ,రాజ్య సభల్లో మందబలంతో వక్ఫ్ సవరణ బిల్లు 2024 నల్ల చట్టాన్ని ఆమోదింప జేసుకోవడం దుర్మార్గమైన,సిగ్గుమాలిన చర్య అని సీనియర్ జర్నలిస్టు,జమాతె ఇస్లామీ హింద్ జాతీయ సభ్యులు యండి ఉస్మాన్ ఖాన్ ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్,చిరాగ్ పాశ్వాన్,జయంత్ చౌదరి లు రాజ్యాంగ విరుద్ధమైన మోడీ,షా ల ప్రతిపాదిత నల్ల చట్టానికి మద్దతు తెలిపి చరిత్ర హీనులుగా మిగిలి పొయ్యారని విమర్శించారు. దేశంలోని అతి పెద్ద రెండవ మెజారిటీ వర్గమైన ముస్లింల మనోభావాలను,ప్రతి పక్షాలు,పౌర సంఘాల అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా పరివార్ ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరించిందని,దానికి చంద్రబాబు నితీష్ కుమార్ లు బేషరతుగా ప్రత్యక్ష మద్దతునిచ్చారని,త్వరలోనే వీరు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకొనే దాకా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి ముస్లింలందరూ వెన్నంటి నిలుస్తారని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో షేక్ అబ్దుల్,జబ్బార్, బాజీబాబా,యాఖూబ్,షబ్బీర్,జాఫర్ మరియు సమీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వాదం అందించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి
( ప్రజా గొంతుక న్యూస్) , 04 ఏప్రిల్ 2025.





నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలం శంకరం తండాకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాపయ్య నాయక్-పూర్ణ దంపతుల కుమారుడు రమేష్-శిరీష ల వివాహ రిసెప్షన్ వేడుక మరియు శంకరం తండా మాజీ వార్డు సభ్యులు శోభ్యా నీలమ్మ కుమారుడు భూక్య వెంకన్న రజిత ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి నవ దంపతులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు హనుమ నాయక్ వట్టే తిరుపతి రెడ్డి వట్టే శ్రీనివాస్ రెడ్డి దామోదర్ లింగ మూర్తి రవినాయక్ గుగులోత్ నాని రాజు శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు..



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే సన్న బియ్యం పంపిణీని మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్,కుసుమ సముద్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ షాప్స్ నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని,పేద ప్రజల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో పేద ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మాకమని కొనియాడారు. ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటి నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ ఇంతవరకు జరగడం లేదని పేర్కొన్నారు. ఇంత గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డిని మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆదరణ,ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వంపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి,అక్రమాలకు తావు లేకుండా,సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని అధికారులను కోరినారు. ఈ కార్యక్రమంలో కేశవులు,కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ పుర్ర బాబు,శ్రీను,రాఘవేందర్,సత్తి, తిరుమలయ్య,తిరుపతి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మండలం యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా నోముల యాదయ్య

ప్రజా గొంతుక ఏప్రిల్ 4 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ మండలం యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా కాసారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నోముల యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గా దేవరకొండ మండలం మాజీ ఎంపీపీ జాన్ యాదవ్ శుక్రవారం అఖిలభారత యాదవ సంఘం సభలో తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవరకొండ మండల యాదవ సంఘం అధ్యక్షులు నోముల యాదయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన యాదవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా సాయిశక్తుల వరకు పోరాడి యాదవ సంఘానికి సభ్యులకు నా సహకారం అందిస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నోముల యాదయ్య అన్నారు.



# ఇందుర్తి అంగన్వాడిలో అక్షరాభ్యాస కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 4 (ప్రతినిధి

పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు ,పిల్లల తల్లిదండ్రులు పిల్లలతో అక్షరాలను దిద్దించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మందడి అనంతలక్ష్మి ,షబానా బేగం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిఎండ్‌బిబిబి



# ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక ఏప్రిల్ 4 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరుగుతున్న శ్రీ హనుమత్,సీతా,లక్ష్మణ సపరివార దేవతా సహిత శ్రీ కోదండ రామ స్వామి వార్ల యంత్ర విగ్రహ,ధ్వజ,శిఖర ప్రతిష్ఠా మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఇనగంటి రాము,నందమూరి సురేష్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మహా బైక్ ర్యాలీని జయప్రదం చేయండి..

వలిగొండ ఏప్రిల్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో జరుగు మహా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని శు క్రవారం.సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక వలిగొండ మండల నాయకులు పిలుపునిచ్చారు సమావేశం.పల్లెర్ల రామచందర్,కూచిమల్ల నగేష్, ల అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవంగా 14వ తేదీ రోజు జరిగే మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంబేద్కరు.సంఘాలు వివిధ కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సిర్పంగి స్వామి,సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య,పెరుమాండ్ల యాదగిరి,రాపోలు పవన్ కుమార్,దుబ్బ రామకృష్ణ, సంగిశెట్టి క్రిస్టఫర్,శీలం స్వామి, దుబ్బ లింగం, కాశమల్ల శేఖర్,చేగురి అజయ్,సలిగంజి బిక్షపతి, మస్కు నరసింహ,జోగు అంజయ్య, పోలేపాక మత్స్యగిరి,ఎడవెల్లి అనిల్,కందుల అంజయ్య,పోలేపాక కుమారస్వామి,ఏటెల్లి నరసింహ,సుద్దాల సాయికుమార్,సూరారం మధు,పల్లెర్ల మధు, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

# నాటు సారా తయారీపై విస్తృత దాడులు 40 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న విస్తృత దాడులలో భాగంగా ఈ రోజు నర్సంపేట ఎక్సైజ్ సిబ్బంది ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టిటిఎఫ్ వరంగల్ మరియు నెక్కొండ పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ చెరువు ముందరి తండా కున్సోత్ తండా గ్రామాలలో దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని 1500 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు బానోతు బుల్లి, బోడ రవి, కున్సోతు శంకర్ , వీరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్ రెడ్డి తెలిపారు ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ నరేష్ రెడ్డి ,ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రజిత, టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# తప్పుడు రిజిస్ట్రేషన్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్‌లో అవినీతి, మోసపూరిత డాక్యుమెంట్‌పై కుత్బుల్లాపూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అవినీతి, మోసాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. “అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విత్ పొసెషన్” అనే పత్రం అనుమానాస్పదంగా ఉందని, దీనిలో ఆధార్, పాన్ కార్డులు తప్పుగా మార్చబడినట్లు గుర్తించామని ఫిర్యాదుదారులు తెలిపారు.ఈ డాక్యుమెంట్ భాగ్యలక్ష్మీ కాలనీ, ప్లాట్ నంబర్ 215, 300 చదరపు యార్డుల స్థలానికి సంబంధించినది. ఈ డాక్యుమెంట్‌ను రద్దు చేయాలని, క్రిమినల్ కేసు నమోదు చేసి పూర్తి విచారణ జరపాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. పిర్యాదు చేసిన వారిలో అకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, రవి ,అరుణ్ రావు , శ్రీనివాస్ గౌడ్, చందు తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ప్రజా గొంతుకు ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 4 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాల పనితీరు విధి నిర్వహణలో ఉన్నటువంటి సిబ్బంది అధికారుల వివరాలు సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు సిబ్బంది నిర్వహిస్తున్న విధులు రౌడీషీటర్లపై ఉన్నటువంటి కేసులు అనుమానితులు ప్రస్తుత స్థితిగతులను గురించి తెలుసుకుంటూ స్టేషన్ సిబ్బందిని వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు మరియు నేర నియంత్రణపై పోలీసు నిఘా అవసరమని మండలంలో నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసిపి సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా బెల్టు దందా ...రాత్రింబవళ్లు తేడా లేకుండా అమ్మకాలు.....

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 4 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (చుంచుపల్లి )



, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల్లో ఒకటి చుంచుపల్లి మండలం ఈ మండలానికి నాలుగు రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి అందులో చుంచుపల్లి, పెనగడప, రాంపురం, సీతారాంపురం. చుంచుపల్లి ఈ మండలానికి కేంద్రం ఈ మండలం భద్రాద్రి, కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉంది చుంచుపల్లి మండల జనాభా సగటున జనాభా 43,360.ఇంత జనాభా కలిగిన మండలంలో మద్యం దుకాణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది మరియు ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ జారీ చేయబడుతుంది ఆ విధంగా మద్యం దుకాణాల్లో మద్యం అమ్మకాలు జరుగుతూ ఉంటాయి అన్న విషయం తెలిసింది కానీ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక సిండికేట్ ఏర్పాటు చేసుకొని బెల్టు షాపుల ద్వారా మద్యాన్ని వారికి ఇష్టం వచ్చిన రేట్ల ప్రకారం అమ్ముతూ ట్రాలీ ఆటోలలో తరలిస్తూ మందు ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి బెల్టు వ్యాపారులు ప్రభుత్వం అనుమతించిన వివిధ రకాల మందు బ్రాండ్స్ మందు దుకాణాల్లో దొరకవు అవి కేవలం బెల్ట్ షాపుల్లోనే దొరుకుతాయి అక్కడ అధిక ధర చెల్లించి మద్యాన్ని కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అధిక ధరలకు విక్రయిస్తున్నారని మందు ప్రియులు లబోదిబోమంటున్నారు. ఈ సిండికేట్ అక్రమ బెల్టు షాపుల వ్యాపారాన్ని అధికారుల కనుల ముందే జరుగుతున్న వారికి ఏమీ తెలియదు అన్నట్లు చూస్తూ ఉండటం గమనార్హం ఈ అక్రమ బెల్ట్ షాపుల వలన ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్న ఎంతోమంది యువకుల జీవితాలు మధ్యలో ఆగిపోతున్న వారు ఎవరికి పట్టదని స్థానికులు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి బెల్ట్ షాపులకు ఒక సమయము అనేదే లేకుండా ఏ సమయం అంటే ఆ సమయంలో మందు అందుబాటులో ఉండటం వలన యువకులు అర్ధరాత్రి వరకు తాగి వాహనాల నడుపుతూ ప్రమాదాల గురి అవుతున్నారు ఈ బెల్ట్ షాపుల దందాను ఆపేది ఎవరని ప్రజలు మొరపెట్టుకుంటున్న పట్టించుకుంటే నాథుడే కరువేయడానికి బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఈ బెల్ట్ దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్నిసార్లు విన్నా తనివి తీరని గాథ సీతారామచంద్ర స్వామి వారిది.జితేష్.విపాటిల్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎన్నిసార్లు విన్నా తనివి తీరని గాథ సీతారామచంద్ర స్వామి వారిది అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి, భక్తుల దరికి చేర్చడంలో కృషిచేసిన ఏ.ఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యుల ను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం శ్రీమతి అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు శ్రీమతి లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్నికిఆహుతి అవుతున్న పనికర ఊర చెరువు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ పనికర ఊర చెరువు లో గుర్తు తెలియని వ్యక్తులు లేదా కావాలని ఎవరైనా చేశారో కానీ చెరువు పై భాగంలో ఉన్న గడ్డికి దర్భ, తుంగ కు నిప్పు పెట్టిన అగాంతకులు దీంతో చెరువు మొత్తం తగలబడుతొంది చెరువులో ఉన్న తుమ్మ చెట్లు సైతం అగ్నికి ఆహుతయే ప్రమాదం పొంచి ఉందని సంబంధిత అధికారులు ప్రత్యేకమైన చొరవ తీసుకుని అగ్నికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పనికరా గ్రామస్తులు కోరుతున్నారు

# చర్ల మండల బిజెపి సీనియర్ నాయకులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి చర్ల మండల బిజెపి నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ లో వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కిసాన్ మోర్చా నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీ సీతారాం నాయక్ పాల్గొని బిజెపి సీనియర్ నాయకులకు శాలువాలతో సత్కారము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల బిజెపి సీనియర్ నాయకులు. బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి రైతుల మొక్కలు నీటిపాలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఈ రోజు అకాల వర్షానికి నెక్కొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో భారీ వర్షం మండు ఎండకు ఒక పక్కన ప్రజలకు ఉపశమనం మరొక పక్క భారీ వర్షం కారణంగా రైతులు పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై పోసిన మొక్కలు నీటిపాలు రైతుల బాధ వర్ణనాతీతం నెక్కొండ మార్కెట్లో పోసిన మొక్కలు మొత్తం వందల క్వింటాల మొక్కలు నీటిపాలై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నాను

# అక్రమ కేసులను ఎత్తివేయాలి - బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగిన ప్రెస్ మీట్ లో భారతీయ జనతా పార్టీ బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండించారు.అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా మాట్లాడుతూ ఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న మా బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో,పోలీసులు కనీస విచారణ జరపకుండా,అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కావునా జరిగిన సంఘటనపై పోలీసులు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్,ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు,పిసి కేశవ్,శ్రీనివాస్ గౌడ్,కె ముక్తేశ్వరరావు,నిఖిల్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిగూడెం లో వీధి కుక్కల కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలి జిఎంపిఎస్

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం

గ్రామంలో వీధి కుక్కలు,కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలని జిఎంపిఎస్ కోరారు గొర్రెల మందల పై పడి గొర్రెలను మేకలను చంపేస్తున్నాయి మరియు గ్రామంలో ఈ బెడదను నివారించాలనీ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నీటితోట్లు రిపేరు చేయించి గొర్రెల మేకలకు నీరు అందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం మాట్లాడారు ఈ యొక్క కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు భీమనగని బాలరాజు గ్రామ జిఎంపిఎస్ నాయకులు బర్మా లింగస్వామి బర్మా బంజారా బెడద మల్లేశం బెడద శ్రీనివాసు ఎర్రగోని శ్రీనివాసు దండగ జంగయ్య యాదయ్య శంకరయ్య తదితరులు పాల్గొన్నారు




# నెమ్మది నెమ్మదిగా సింగరేణి స్థలం కబ్జా కి సిద్ధం

సింగరేణి ఎస్టేట్ విభాగం చర్యలు శూన్యం
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 4 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం) సింగరేణి కోల్ బెల్ట్ గా ముద్ర వేసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఆస్తులు విస్తారంగా ఉన్నాయి. అయితే కొంత భూమిలో సింగరేణికి సంబంధించిన పరిశ్రమలు ఉండగా, మరికొంత భూమి అక్కడక్కడ ఖాళీగా ఉండటంతో వాటిపై కబ్జాదారులు కన్నేశారు. ముఖ్యంగా కొత్తగూడెంలోని కోర్టు వెనకాల ఎమ్మార్వో ఆఫీస్ పక్కన గతంలో ఉన్న సింగరేణి క్వాటర్స్ పాతబడి శిథిలావస్థకు చేరిన నిరుపయోగంగా మారడంతో రెండు క్వార్టర్స్ మధ్య గల స్థలాన్ని ఆక్రమించేందుకు కబ్జాదారుల కన్ను పడింది. వెంటనే ఆక్రమించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు ఆ స్థలాన్ని మొదట శుభ్రం చేయించి స్కూల్ పిల్లలకు విరామ సమయంలో ఆడుకునేందుకు వాడుకున్నారు, మెల్లిగా కొంతకాలానికి వారి స్కూల్ బస్సు నిలపటానికి వినియోగించారు వారి సొంత స్థలం లాగా ఒక ప్రక్క ఐరన్ గేటు ఏర్పాటు చేసి ఎవరికి అవకాశం లేనట్టుగా ఆ స్థలం సొంతమే అయినట్లు వ్యవహారం నడుస్తోంది కొద్ది రోజుల తర్వాత వారి సొంత నిర్మాణం చేపట్టిన ఆశ్చర్యం లేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు. కనుక సింగరేణి ఎస్టేట్ అధికారులు ఆ స్థలాన్ని గమనించి ప్రవేట్ వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించకుండా చర్యలు చేపట్టవలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు .సింగరేణి స్థలాలను కబ్జా చేస్తున్నా సింగరేణి ఎస్టేట్ విభాగం చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.





# జయ గార్డెన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, ఏప్రిల్ 4:ప్రజా గొంతుక:

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాయన్న గూడ రోడ్డులో నూతనంగా నిర్మించిన జయ గార్డెన్ ను రాజేంద్రనగర్ శాసనసభ్యులు టీ. ప్రకాష్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోలన్ సుష్మ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, జయ గార్డెన్ ప్రొప్రైటర్ బండి సిద్దయ్య యాదవ్, బండి శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ% “ప్రాంత అభివృద్ధికి ఇలాంటి ప్రాజెక్టులు దోహదపడతాయి. వృద్ధి చెందుతున్న శంషాబాద్‌కు ఇది మరో మెరుగైన ఆధునిక వేదిక” అని తెలిపారు. జయ గార్డెన్ ఆధునిక వసతులతో అందరికీ అనుకూలంగా ఉండేలా నిర్మించామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# బాలికల ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ

ప్రోత్సహిస్తున్న ఎన్ వి ఓ డాక్టర్ ప్రభుదేవా
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 4/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




( కొత్తగూడెం) వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికా విద్యను ప్రోత్సహించడంలో మండల విద్యా అధికారి ( ఎంఇఓ) డాక్టర్ ప్రభుదాయాల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలికల విద్య ప్రాముఖ్యతను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.బాలికా విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు మరియు సమాజానికి తెలియజేయడానికి ఎంఇఓ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. బాలికలు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, వారికి అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను వివరిస్తున్నారు.బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి మరియు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళలు, క్రీడలు, సాంకేతికత వంటి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవటం, పిల్లల ప్రాథమిక అభ్యాసానికి పునాది వేయడం, అభ్యాస ఫలితాలను మెరుగుపరచటం, సమానత్వం చెరికను ప్రోత్సహించటం, జీవిత నైపుణ్యాలను మెరుగుపరచడం బాలికల సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించేలా నూతన వస్త్రాలు బహూకరించడం.ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు మరియు ఇతర విద్యా సామగ్రిని అందిస్తున్నారు.చదువులో రాణించిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు.వారిని ఆదర్శంగా నిలిపేందుకు మరియు ఇతరులను ప్రోత్సహించడానికి సన్మానాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమాల ద్వారా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలికా విద్య గణనీయంగా మెరుగుపడుతోంది. బాలికలు చదువుకుని తమ కలలను సాకారం చేసుకుంటున్నారు.

# ఎల్కూరు లో శ్రీసీతా రాముల విగ్రహ ప్రతిష్టలు

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ లక్ష్మణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 4,5,6 తేదీలలో జరుగుతాయని ఎల్కూరు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 4న గణపతి పూజ, దేవత ఆహ్వానం, హోమం, జలాధివాసం, జరుగుతాయని, 5న హోమాలు, దాన్యాధివాసం, పుష్పాదివాసం, సెయ్యది వాసం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 6న ఉదయం శ్రీ సీతారామ, ఆంజనేయ, లక్ష్మణ దేవత విగ్రహాల ప్రతిష్టలు జరుగుతాయని తెలిపారు. ఇట్టి విగ్రహ ప్రతిష్టలు ప్రముఖ సహస్రధిక విగ్రహ ప్రతిష్టాపన చారి రమేష్ చారి ఆధ్వర్యంలో 1047 విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తిలకించి తరించాలని తెలిపారు.

# ఎస్ ఎల్ కె టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 4)సూర్యాపేట:



పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో ఎస్ ఎల్ కే టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించాలని, విద్యార్థి దశ నుండి స్వీయ క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన 19వ వార్డు మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ మాట్లాడుతూ .... విద్యార్థులు క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, అలవర్చుకొని మంచి నడవడితో మెలగాలని బావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ వేడుకలలో చిన్నారుల వేషాధారణ నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ కే ఎల్ కే కాలేజీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున, ఎస్ ఎల్ కే చైర్మన్ సుంకరి నగేష్, ప్రత్యేక అతిథులుగా మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ, న్యూ సిటీ సెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్. శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఫరుక్‌నగర్‌లో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వేళ కందివనం తాండలో ద్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా
ఆలయ అభివృద్ధికి సహకరించేలా చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, శుభం కలగాలి: ఎమ్మెల్సీ
వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తుల సమక్షంలో ద్వజస్తంభ ప్రతిష్టాపన, తీర్థ ప్రసాద వితరణ
ప్రజా గొంతుక/తెలంగాణ బ్యూరో(రాజమోని. రవీందర్ గౌడ్)





రంగారెడ్డి జిల్లా, ఫరుక్‌నగర్ మండలం, కందివనం పిట్టలగడ్డ తాండ గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన, ద్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు నాగరకుంట నవీన్ రెడ్డిని దేవస్థాన యాజమాన్యం ఘనంగా స్వాగతించి సత్కరించింది.అనంతరం శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు ద్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. భక్తులతో కలిసి తీర్థ ప్రసాదాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పూనకంతో నిండి, భక్తజనం పెద్ద సంఖ్యలో హాజరై దేవుడి దివ్య దర్శనం చేసుకున్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: టీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్‌లు అమృ నాయక్, యాదయ్య,శివజ్యోతి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి,శంకరయ్య గౌడ్, శివ,బాబూ నాయక్, లక్ష్మణ్ నాయక్, నరేశ్ గౌడ్, బాల్ రాజు, అశోక్ గౌడ్, దినేష్ సాగర్, గుట్ట రాజు,రమేష్,అనుమారిరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంటోత్సవ్

సిటీ హైస్కూల్ లో ఘనంగా టాలెంటోత్సవ్ వివిధ ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 4)సూర్యాపేట



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమ శిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు.విద్యార్థుల వినూత్న ఆలోచనలను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా తమ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు టాలెంటోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటి విద్యాసంస్థలలో స్నాతకోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యూకేజీ 310 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ముగించుకొని ఒకటవ తరగతికి ప్రమోట్ అయిన సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థల నిర్వహించిన స్నాతకోత్సవంలో యూకేజీ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వైజ్ఞానిక సాంస్కృతిక,సామాజిక బాధ్యతలు, వారి వారి లక్ష్యాలు వారు యూకేజీ నందు నేర్చుకున్న పద్యాలు, దేశాలు వాటి రాజధానులు, భారతావనిలోని రాష్ట్రాలు వాటి రాజధానులు, మన దేశం యొక్క ఎల్లలు, నదులు వాటి పరివాహక ప్రాంతాల రాష్ట్రాల యొక్క ప్రాముఖ్యత, పూర్వకాలంలో ఆటలాడుకోవడం వలన లబ్ధి పొందే ఏకాగ్రత శారీరక దృఢత్వం ఇప్పుడు అలవర్చుకున్న సెల్‌ఫోన్ లాభనష్టాలు కళ్ళకు కట్టినట్టు వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు కార్యక్రమంలో పిల్లల ప్రదర్శనలు చూసి పాల్గొన్న తల్లిదండ్రులు ఉత్తేజితులై వారు కూడా లయబద్ధంగా నాట్యం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్ బాబు త్రినిటీ, విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జన మంజుల విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# .ప్రధానోపాధ్యాయుని పదవి విరమణ.

ఈ సన్మాన కార్యక్రమంలో మల్దకల్ జడ్పీహెచ్ 1998పూర్వ విద్యార్థులు, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా గొంతుక ):



నేడు రంగారెడ్డి జిల్లా ఇప్పుయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలగెజిటెడ్ ప్రధానో పాధ్యాయుడు పాండురంగయ్య పదవి విరమణ పొందిన సందర్భంగా నేడు షాద్ నగర్ సాయిరాజ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవీవిరమణ సన్మాన కార్యక్రమంలో మల్దకల్ జెడ్పిహెచ్ఎస్ 1998 పూర్వ విద్యార్థులు పాల్గొని సన్మానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి సేవలు మరువలేనివి అని పూర్వ విద్యార్థులు గత స్మృతులను కొనియాడుతూ...పాండురంగయ్య మల్దకల్ మండలం ఎల్కూరు, మల్దకల్ జడ్పీహెచ్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఈ ప్రాంతంలోఅందరికీసుపరిచితుడుగా ఉంటూ ఈ ప్రాంతంలో విద్యార్థులను గణితంలో మెలకువలు నేర్పుతూ... విద్యార్థులను ఉన్నత స్థానంలోకి తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసి విద్యార్థుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి తోడ్పడుతు పాండురంగయ్య గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదవి విరమణ పొందుతున్న సందర్భంగా గత సేవ స్మృతులను కొనియా డుతూ... ఆయన ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో కూడా విద్యార్థులకు గణిత సందేహాలను, విద్యాభివృద్ధికి, సమాజసేవ కార్యక్రమంలోపాలుపంచుకుంటారని పూర్వ విద్యార్థులు కోరుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బసవరాజ్, నరసింహయ్య శెట్టి, ప్రవీణ్ కుమార్ శెట్టి, ఉప్పరి తిమ్మప్ప, నరసింహారెడ్డి, యుగంధర్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్‌కుభూమిపూజ చేసిన:డిజిపి.

గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో 2 కోట్ల 65 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టే నూతన పోలీస్ స్టేషన్ కు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా..జితేందర్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రం తంగడిపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్.ఈ కార్యక్రమనికి వచ్చిన అతిధులకు కంపనీ డైరెక్టర్స్ బోయ రాకేష్ మరియుఎస్.కె ఖాదర్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విపరీత వాతావరణ కాలుష్యంలో భాగంగా ప్రజలు కాలుష్య నివారణనే ద్యేయంగా ఇలాంటి ఎలక్ట్రిక్ వాహనాల పై దృష్టి పెంచి కాలుష్యం నివారణకు దొహదపడాలన్నారు.రాబోయే కాలంలో వాతావరణం బాగుండాలంటే విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలనీ, ఈ వాహనాల ఉపయోగంలో ప్రతి ఒక్కరికి డబ్బులు ఆదా చేయడంతో పాటు పర్యావరణన్ని కాపాడే వారావుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిధులు నాయకులు పాల్గొన్నారు బోయ. దేవేందర్ (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు),బాబా షరీఫ్ మాజీ కాన్సిలర్, విరమళ్ళ వెంకటేష్ గౌడ్, బడేటి సత్యనారాయణ, ఉష్కగుల నాగరాజు, చలామంద రాజు, తుర్పింటి రవి,కడగంచి రాజేష్,ఎండి యూసఫ్,బోయ లింగస్వామి,ఆరుట్ల లింగస్వామి బైరు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష మహా యజ్ఞం

యజ్ఞం కాలుస్తున్న స్వాములు ప్రజా గొంతుక న్యూస్//నర్మెట్ట



హన్మంతాపూర్ గ్రామములో హనుమాన్ దీక్ష స్వాములు ఘనంగా మహా యజ్ఞం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామములో పండుగ వాతావరణం నెలకొంది.. గురువులు రాగుల బీరయ్య బేజాడి మల్లేశం ఆధ్వర్యంలో సుమారు 52 మంది హనుమాన్ స్వాములు ఇరుముడి కట్టుకొని,యజ్ఞం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ నెల 12 వ తారీకున హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేస్తారు. అందులో భాగంగానే యజ్ఞం పూజా చేయడం జరిగింది.. ఈ కార్యక్రమములో స్వాములు యాట క్రాంతి కుమార్,దూసరి శ్రీనివాస్, భైరగోని చంద్రమౌళి, మూల కిరణ్, కాల్వ రాజు, ఎదునూరి కర్ణాకర్, గుండ్లపల్లి రాజు, గొడ్డటి శ్రీనివాస్, దేవా, రాజేష్, ప్రవీణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు....

# రాచన్నపేట ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ఏప్రిల్ 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలంలో జగన్నాధపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధి లో రాచన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం వేడుక కార్యక్రమం జరిగాయి.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు డాన్సులు,పాటలు,సాంస్కృతిక కల్చరల్ ప్రోగ్రాం లు నిర్వహించారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగన్నాధపురం పరిధి స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జి భాస్కర్ పాల్గొన్నారు.స్కూల్ కాంప్లెక్స్ పరిధి సెక్రెటరీ కొమ్ముగూడెం పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం కుమార్ ఈ కార్యక్రమం పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుంజ కృష్ణకుమారి మాట్లాడుతూ.పాఠశాలలో పిల్లలకు కార్పోరేట్ స్థాయి మెరుగైన విద్యనుఅందించడం మా లక్ష్యమని చదువు బోధించే విషయములో ఎక్కడ కూడానిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా విధులకు హాజరు అవుతున్నమని,గ్రామ ప్రజలు కూడా వారి వంతుగా పాఠశాల అభివృద్ధికి సలహాలు సహకారాలు తోడ్పాటు అందించాలని ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని పిల్లలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పించబడ్డాయని,పిల్లలకి పుస్తకాలు,నోటు పుస్తకాలు యూనిఫామ్ విషయంలో కూడా ఎలాంటి ఇబ్బంది లేదని,మధ్యాహ్న భోజనం ప్రభుత్వ డైట్ మెనూ ప్రకారం పిల్లలకు రుచికరమైన కూరలతో కలిగిన భోజనం పెడుతున్నామని తెలియజేశారు.ఈ వార్షికోత్సవ వేడుక కార్యక్రమం లో రాచన్నపేట పాఠశాల ఉపాధ్యాయురాలు కారం కృష్ణ వేణి,న్యూస్ లైన్ తెలంగాణ రిపోర్టర్ కుంజ సూర్యనారాయణ,స్కూల్ చైర్మన్ కుంజ వెంకట్,బయట వీరస్వామి,పెనుబల్లి చంద్రమ్మ,స్కూల్ వివో చైర్మన్ సున్నం దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ని కలిసిన డిసిసి అధికార ప్రతినిది తక్కల్లపల్లి రవీందర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ఖానాపూర్ తక్కల్లపల్లి రవీందర్ రావు నూతన వధూవరులతో కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకొని, ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవి రావాలని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి జరగాలని కోరుకోవడం జరిగింది ఇట్టి తీర్థప్రసాదాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి పాల్గొన్నారు




# కాకతీయ పాఠశాలలో ఫుడ్ ఫేస్ట్ సైన్స్ క్విజ్ కాంపిటీషన్ ...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రం కాకతీయ పాఠశాలలో వివిధ రకాల వంటలతో ఎంతో రుచికరమైన అహల్లాదకరమైన పౌష్టిక ఆహారం కలిగిన వంటలతో కాకతీయ పాఠశాలలో వంటలు పోటీలనువిద్యార్థులుఉపాధ్యాయురాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల,తల్లిదండ్రులు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాధ్యతలను, మనీ ట్రాన్సాక్షన్ కమ్యూనికేషన్ వంటి అలవాట్లను సుజనాత్మకతనుపెంపొందించుకోవడానికి అని పాఠశాల డైరెక్టర్లు శ్రీకాంత్ జోషి, రాముడు కురవ, వ్యక్తం చేశారు. ఇంకా ముందు ముందు పాటుగా ఇంటర్ క్లాసు సైన్స్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది కాంపిటీషన్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్ , గోల్డ్ మెడల్ మరియు మేమెంటో లను డైరెక్టర్లు శ్రీకాంత్, రాముడు కురవ, పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రకు బయలుదేరిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్




ఈనెల 21న సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ చేపట్టిన చైతన్య యాత్ర శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకి చేరింది. ఈ చైతన్య యాత్రకు తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు తరలివెల్లి చీమ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. బీబీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాదాద్రి భువనగిరి జిల్లా యాత్ర చేపట్టి అనంతరం భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేశారు. అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాలకృష్ణారెడ్డిది క్రియాశీలక పాత్రని ఆయన ఆశయాలు సాధించాలంటే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకత్వంతోనే సాధ్యమని అందుకు తెలంగాణలోని నలుమూలల ఉన్నటువంటి ఉద్యమకారులు ఏప్రిల్ 21న జరిగే ప్లీనరీని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యమకారులను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, తొలి మలి ఉద్యమకారుడు బట్టు రామచంద్రయ్య, ఉద్యమకాలపురం జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి మల్ల వెంకటేశం గౌడ్ ,జిల్లా కార్యదర్శి స్వామి, కన్నెకంటి శ్రీనివాస్ చారి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షురాలు ఐటి పాముల పుష్ప, ఉపాధ్యక్షుడు ఎక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, కొండూరు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్ ఆశయ సాధనాలను కొనసాగిద్దాం..పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం 4 ఏప్రిల్ 2025




న్యూస్ టుడే ఉప్పల్( ప్రజా గొంతుక) ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లోని శ్రీరస్తు కన్వెన్షన్లో ఏఐసిసి టి పి సి సి, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇంచార్జ్, మీనాక్షి నటరాజన్ ఆదేశ అనుసారం జైలిబాపు జైలిభీమ్,జై, సంవిధాన్లి అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి దాని అనుబంధ సంస్థలు ల దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు .పార్లమెంటులో పార్లమెంటులో బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన హోం మంత్రి అమిత్ షాను రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ పెద్దలు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సీనియర్ నేత హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనందరికీ ఒక మార్గం ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శోభారాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ ప్రతినిది తోఫిక్ , అంజి రెడ్డి , మాజీ కౌన్సిలర్ రాజేందర్ , సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి , చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి , కృష్ణా రెడ్డి , మురళి గౌడ్ ,లింగంపల్లి రామకృష్ణ, హెచ్ ఆర్ మోహన్ , బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి ,బజాజ్ జగన్నాథ గౌడ్ ,ఆకిటి ఆగం రెడ్డి , కొంపల్లి బాలరాజు , ప్రకాష్ రెడ్డి , గణేష్ నాయక్ , కంది శ్రావణ్ రెడ్డి , ఉప్పల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారం అరుణ్ పటేల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వర్ , డివిజన్ అధ్యక్షులు, రఫీక్ ,కాసేట్టి ప్రసాద్ , సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , అంజయ్య , కప్పర సాయికిరణ్ గౌడ్ , బండారి శ్రీకాంత్ గౌడ్ , రాజేష్ ముదిరాజ్ , జి విజయ్ కుమార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,ఎస్సీ ,ఎస్టి ,బీసీ మరియు మైనారిటీ. మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ %చీూఖ×% మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 4 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి కృష్ణ జయమ్మ దంపతులు దురదృష్టవశాత్తు ఆక్సిడెంట్ కావడంతో ఈ విషయం తెలుసుకు రాఘవరెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తనవంతు ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలు పంపించడం జరిగింది. వారు హాస్పటల్లో చికిత్స అనంతరం వారిని వారి నివాసంలో పరామర్శించి పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి యువ నాయకులు బొమ్మిడాల శంకర్ , బుర్ర మురళి గౌడ్. ఈ కార్యక్రమంలో బండారి నగేష్ ,బండారి ముత్యాలు , సంద్ర లక్ష్మయ్య , సాలె దశరథ్ , బబ్బూరి శ్రీను , పిల్లి అంజయ్య , కొత్తపల్లి నాగేష్ , బుర్ర శ్రీను , బుర్ర విజయ్ గౌడ్, పెద్దపులి సతీష్ , దినేష్ రెడ్డి , బాసంపల్లి నరసింహులు , గొల్ల స్వామి, గాన్ల ఆంజనేయులు, తలారి హనుమంతు , మ్యాదరి నరహరి, సంద్ర వేణు , గొల్ల శ్రీశైలం , కమ్మరి వినయ్ , పిల్లి సుధాకర్ , సంద్ర విష్ణు , ముస్కురి కన్నయ్య , కమ్మరి రాము , విష్ణువర్ధన్ రెడ్డి, బబ్బూరి శివశంకర్, గుర్రాల భూపాల్ పిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభ విజయవంతం కావాలి

–ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





ఏప్రిల్ 27న జరిగే బహిరంగ సభ విజయవంతం కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ నయీం భాయ్ ఆధ్వర్యంలో ఎలుకతుర్తి సభ జరిగే ఆవరణలో అల్లా దేవునికి ప్రార్ధనలు చేశారు.సభ విజయవంతం కావాలని ఆ అల్లా దీవెనలు కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి ఎప్పటికీ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీకి మైనార్టీ బలం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ,మహమ్మద్ అజార్,మహమ్మద్ ఇక్బాల్,మహమ్మద్ ఇస్మాయిల్,మహమ్మద్ జహీర్,మహమ్మద్ సుభాన్,మహమ్మద్ సందాని,మహమ్మద్ తహీసీన్,మహమ్మద్ సల్లవుద్దిన్,మహమ్మద్ సర్దార్ అలీ,మహమ్మద్ గౌస్,ఎంఏ రషత్,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం 4 ఏప్రిల్ 2025



న్యూస్ టుడే ఉప్పల్ ( ప్రజాగొంతకలిప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలోని 85 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి రావు తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తానని అందరికీ హామీ ఇస్తున్నాను.

# నూతన గృహప్రవేశానికి హాజరైన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

ప్రజా గొంతుక/జడ్చర్ల జడ్చర్ల, మార్చి 16 (ప్రతినిధి):



జడ్చర్ల మండల కేంద్రంలోని గౌరీ శంకర్ కాలనీలో నిర్వహించిన నూతన గృహప్రవేశ మహోత్సవం కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, పాల్గొన్నారు. సాయినాథ్ స్వీట్ హౌస్ తిరుపతయ్య, విటల్, సంతోష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబానికి శుభవాక్కులు చెప్పారు.ఈ కార్యక్రమంలో కుట్ర యాదయ్య గౌడ్, బంధుమిత్రులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 4:



మెదక్ జిల్లా.నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ కి శాలువా కప్పి ఆహ్వానించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గ్రంథాలయం చైర్మన్ సుహాసిని రెడ్డి, శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట్ మండల్ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లబ్ధిదారులు, కార్యకర్తలు అందరూ తదితరులు పాల్గొనడం జరిగిందితదితరులు పాల్గొనడం జరిగింది.

# వేసవి కాలంలో తాగు నీటి ఎత్తండి లేకుండా చూడాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వహణ గ్రామాలలో చలివేంద్ర లు ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కిరణ్ పంచాయతీ రాజ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# సన్నబియ్యంపంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో ఎల్. రవిచంద్ర రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకుసన్న బియ్యం పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించిన దుగ్గొండి ఎమ్మార్వో ఎల్. రవిచంద్ర రెడ్డి మరియునర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు దుగ్గొండి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు మరియు మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు ఈ కార్యక్రమంలో మండలనాయకులు అజ్మీర తిరుపతి ద్యాగం శివాజీ రమేష్ బండారి ప్రకాష్ కోలుగురి సుమంత్ మందఅజయ్ భూక్యా గోపి గ్రామ వార్డు మెంబర్లు మందరమేష్ కోలుగురి ప్రశాంత్ గ్రామ నాయకులు గడ్డం రజనీకాంత్ కొలుగూరి మహేందర్ మంద కుమారస్వామి కోలుగురి బాబు డీలర్ విజయ ఇసంపెల్లి కరుణాకర్ గ్రామ ప్రజలుమహిళలు తదితరులు పాల్గొన్నారు,

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను. ఎంపీడీఓ కార్యాలయం లో అందజేయాలి. రామారెడ్డి ఎంపీడీఓ తిరుపతి వెల్లడి.

ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం లోని గ్రామ ప్రజలు రాజీవ్ యువ వికాసం. పథకం కు వీలు అయినంత. లబ్ధిదారులు ఆన్లైన్ చేసుకొని. స్థానిక. ఎంపీడీఓ.తిరుపతి తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం బిల్డింగ్ నిర్మాణపనులువేగవంతం

కేశంపేట, ఏప్రిల్ 4 (ప్రతినిధి ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ యువతకు అండగా నిలుస్తోంది. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో అభివృద్ధి పరంగా చేపట్టిన అబెడ్కర్ యువజన సంఘం భవన నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రామ యువతీ యువకులకు ఇది ఒక ప్రోత్సాహకరమైన అడుగు కావడంతో, స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మద్దతుతో నిర్మిస్తున్న ఈ భవనం త్వరలోనే పూర్తి కావలసి ఉంది

# మేకల నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి.

ప్రజా గోంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామంలోని మేకల నాగిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. మేకల నాగిరెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,చింత రెడ్డి యాదగిరి రెడ్డి,రాజేష్ రెడ్డి, కూనూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య,మేకల కోటిరెడ్డి, శ్రీరాములు,ఆవుల కుమార్, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి,షేక్ అమీర్, వంగూరి మహేష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రజా రాజ్యంలో పేదలకు సన్నబియ్యం

మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శిర్ప హనుమంతు ప్రజాగొంతుక,చౌడాపూర్:




దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవానికి సన్నబియ్యంతో ఆహారాన్ని అందించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఇందిరమ్మ ప్రజా రాజ్యం లో ధనవంతులు తినే సన్న బియ్యం పేదలకు అందుబాటులోకి తెచ్చి పంపిణి చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిర్ప హనుమంతు అన్నారు.శుక్రవారం రోజున పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండలం,మల్కాపూర్ గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిర్ప హనుమంతు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందుబాటులో సన్నబియ్యం తేవడం జరిగిందని,ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన లో పేద ప్రజలకు సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు.ఇప్పుడు పంపిణీ చేస్తున్న ఇదే సన్న బియ్యం మార్కెట్లో కొనాలంటే కిలో రూ,50 నుంచి రూ,60 లు ధర ఉందన్నారు.ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ షాప్ ల ద్వారా పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది.ఎన్నికల హామీలో లేకున్నా పేద ప్రజల కోసం సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమం లో చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శిర్ప హనుమంతు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు ఎంపీ ఓ కు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది

ప్రజా గొంతుక ఎలిగేడు



ట్రెజరీ లో నిలిచిన 2024 జూలై డిసెంబర్ వరకు ఆరు నెలల బకాయి వేతన విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించగా గ్రీన్ చానల్ ద్వారా 2020 జనవరి నుండి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలో కొనసాగించాలని సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని రెండవ పి ఆర్ సి ని వర్తింపు చెయ్యాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య మాట్లాడుతూ.గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గత ఐదు ఆరు నెలల వేతనాలు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలి అని పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్రప్రభుత్వం 2024 డిసెంబర్19 న పంచాయతీ కార్మికులకు ఆరు నెలల బకాయి చెల్లింపులకై 149 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ మొత్తాన్ని కార్మికుల బకాయి వేతనాలు మాత్రమే ఖర్చు చేయాలని అన్ని గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మిక సమస్యల పరిష్కారం కై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వేతనాలు చెల్లింపుల ప్రక్రియ జరుగుతుంది ఇబ్బందులు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో పలె గ్రీన్ చానల్ ద్వారా 2025 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతంలో చెల్లిస్తామని ప్రకటించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబంలో ఆనందోత్సవాన్ని కలిగించింది రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకపోవడంతో కార్మికుల్లో రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తి పెరిగింది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభము చేయాలి. జిల్లా. కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



పత్రిక ప్రకటన కామారెడ్డి - తేది 04.04.2025యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్ లనుఅందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తేలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్నలు కోనుగోళ్లకు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళ్లు ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్ లనుఅందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తేలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్నలు కోనుగోళ్లకు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళ్లు ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

స్వీట్స్ పంచిన జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు బోడ దివ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు,మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను జాతీయ మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు బొడ దివ్య ఆధ్వర్యంలో స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య మాట్లాడుతూ దళిత ముద్దుబిడ్డ , తెలంగాణ ఉద్యమ నేత అద్దంకి దయాకర్ భవిష్యత్తులో ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయపూడి నిర్మల,బెజ్జం రాణి,ఎలిజాల కళ,ఎలిజాల అగ్ని, అంతోటి నిర్మల,అంతోటి నందిని, భూదేవి,మల్ల రామచందర్,మోత్కూరు లక్ష్మి,అంతోటి సూరి,అంతోటి పూజ, అంతోటి లీల,బోడ కృష్ణ,రాయపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో వార సంత, వాటర్ ప్లాంట్ లీజు కోసం వేలంపాట

ప్రజా గొంతుక/మల్యాల

మల్యాల మండల కేంద్రంలోని శుక్రవారం వారసంత మరియు షాపింగ్ కాంప్లెక్స్ వాటర్ ప్లాంట్ లకు కలిపి వేలం పాట నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వేలం పాట పోటీదారుల మధ్య పోటాపోటీగా సాగింది. స్పెషల్ ఆఫీసర్ మనోజ్ కుమార్ వేలం పాటను పర్యవేక్షించారు .మొత్తం 8 మంది వేలం పాటలో పాల్గొనగా మ్యాదరి సుదర్శన్ అనే వ్యక్తి రూ:3,26,500/- లకు వారసంతను , జలంధర్ అనే వ్యక్తి రూ: 94,710/- వాటర్ ప్లాంట్ ను దక్కించుకున్నారు . షాపింగ్ కాంప్లెక్స్ లోని పలు షాపులను పాత యజమానులకు అదనంగా 5% పెంచేశారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , సిబ్బంది , గ్రామస్తులు దూస వెంకన్న , బట్టు పవన్, కేశెట్టి సంతోష్, దొంతరవేణి శేఖర్, యాగండ్ల పరుశరాం , బేతి లక్ష్మి నారాయణ , మిట్టపెల్లి హరిక్రిష్ణ , ముసుకు దేవయ్య , అలంకార్ , హరీష్ , భూమేష్ , తదితరులు పాల్గొన్నారు .





# హనుమాన్ జయంతి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండలం ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాబోయే చిన్నజయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని స్వాములకు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయ పరిసర ప్రాంతాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత, ఆలయ ఈ.వో శ్రీకాంత్క రావు తో కలిసి పర్యవేక్షించి, సమీక్షా సమావేశం నిర్వహించి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచన చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.

# భవిష్యత్తు లో రోబోలు చేసే పనులు ఎంతో ఉపయోగం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి



(గ్యాదే నవీన్):రోబోలు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని డాక్టర్ ఎం.డి అసీం ఇక్బాల్ అన్నారు.నగరంలోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం అన్యువల్ రోబోటిక్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మానవులు చేసేందుకు సాధ్యం కానీ పనులలో అనగా బాగా అపరిశుభ్రమైన,ప్రమాదకరమైన మొండి పనులు చేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు ఉత్పాదక శాస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు వినియోగదారులు పారిశ్రామికవేత్తలను భారీ స్థాయిలో తయారుచేసే కార్యకలాపాలకు రోబోలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ డాక్టర్ జెఎస్ పరంజ్యోతి.పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాగుంట గ్రామానికి సీతారాముల పంచలోహ విగ్రహాలను వితరణ చేసిన...

-శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( ప్రజా గొంతుక):





గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం శ్రీరామ నవమి సందర్భంగా పాగుంట గ్రామస్థుల కోరిక మేరకు సీతారాముల పంచలోహ విగ్రహాలను ఇప్పించాలని విన్నవించగా - స్పందించి వెంటనే శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి సీతారాముల పంచలోహ విగ్రహాలను తెప్పించి గ్రామస్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పాగుంట గ్రామస్తులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.అనంతరం సీతారాములకళ్యాణమహోత్సవంలో పాల్గొనాలని విన్నవించగా తప్పకుండ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామస్థులకు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఘనంగా స్పందన డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 4)సూర్యాపేట:

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలో జివివి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం స్పందన డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో లక్ష్యాన్ని ఎంచుకోని దానిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో సెల్ ఫోన్ తో సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్ధంగా లక్ష్యసాధన ను సాకారం అయ్యేలా శ్రమించాలని చెప్పారు. ప్రతి ఒక్కరు సమయాన్ని సద్వినియోగం చేసుకొని కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి.కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, డైరెక్టర్ లు వేణు,శర్మ, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాంబండ దేవాలయ హుండీ లెక్కింపు

దేవాలయ కార్యనిర్వాహకారి బాల నరసయ్య,చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం పెద్ద జాతరకు సంబంధించిన స్వామి వారి హుండీ లెక్కింపగా రూపాయలు 3,36,895/- అక్షరాల మూడు లక్షల 36 వేల ఎనమిది వందల తొంబై ఐదు రూపాయలు వెలుబడినవని దేవాలయ కార్యనిర్మాధికారి బాల నరసయ్య,చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదేవిధంగా స్వామి వారికీ మొక్కుబడుల రూపంలో వచ్చిన 8 కోడెలు చిన్నవి వేలంపాట వేయగా 64,500-/- మనవిచెర్ల గ్రామానికి చెందిన రైతులు దక్కించుకున్నారని సూచించారు.కార్యక్రమంలో పర్యవేక్షకులు శాంతికుమార్ కార్యనిర్మాధికారి మర్పల్లి, దేవాలయ ధర్మకర్త మండలి, దేవాలయ అర్చకులు,గ్రామ ప్రజలు, భక్తులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైనదేవాలయం

**ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్**




చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలోవ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా సమాజం శ్రేయస్సు కోసం దేవాలయంలో శ్రీ రామకోటి యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు సమాజ శ్రేయస్సు కోసం అన్ని రకాలుగా మంచిగా ఉండాలని ఉద్దేశంతో దేవాలయంలో రామకోటి మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆరో తారీకు అనగా ఆదివారం రోజున సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించవలసిందిగా కోరారు. రామకోటి మహాయజ్ఞం లో పాల్గొంటున్న వరకంతం జంగారెడ్డి పుష్ప దంపతులు మరియు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సహకరిస్తున్నటువంటి భక్తులందరి దేవాలయ కమిటీ ఉత్సవ కమిటీ బాల భక్త సమాజం కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక,చౌడాపూర్:



శుక్రవారం రోజున పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో చౌడాపూర్ మండల కేంద్రంలో ఈనెల 5,6 తేదీలలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ

## చారిత్రాత్మకం మాజీ ఎంపిటిసి పిల్లి రామస్వామి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 4 కొండమల్లేపల్లి.



పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మకమ్మని మాజీ ఎంపిటిసి పిల్లి రామస్వామి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తభావి గ్రామంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉందన్నారు. గతంలో సన్న బియ్యం కొనలేని పేదలకు ఈరోజు ప్రభుత్వం పంపిణీ చేయడంతో ఉన్నత వర్గాలకు సమానంగ ప్రతిరోజు తినే అవకాశం రావడం సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు గౌడ్ రమావత్ రాజు నాయక్, ఏరుకొండ రాము, పిల్లి కృష్ణ, మావిళ్ళ శేఖర్ ,జబ్బు శ్రీను ,జబ్బు వెంకటయ్య, రమావత్ పకీర, పత్య, బాలు, యాదయ్య, సత్తయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ... సన్న బియ్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ప్రజా గొంతుక,చౌడాపూర్:





రాష్ట్రంలోని పేదలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది.ఆహార భద్రత కార్డులు కలిగిన వారికీ ఇప్పటికే ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు.పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్,పుర్సం పల్లి,మల్కాపూర్,గ్రామాలలో శుక్రవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కట్ట రామ్మోహన్ శర్మ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,కొకటం శివ శంకర్,యాదయ్య,పుల్లప్ప,ఏర్కలి రాజు,సంటి యాదయ్య,నర్సింలు, బుచ్చయ్య,డీలర్ మఠం రాజశేఖర్,గ్రామ పంచాయితీ సెక్రటరీ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 4 :



మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా పలు రేషన్ దుకాణాలలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాలలోని లబ్ధిదారులు చారిత్రాత్మక నిర్ణయం అంటూ కొనియాడారు. ఎన్నో ప్రభుత్వాలు పరిపాలన కొనసాగించినప్పటికీ, సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు పులిమామిడి నవీన్ గుప్తా కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

# పిఎస్ హెచ్ఎం జిల్లా అధ్యక్షునిగా తుప్పలి ఆనంద్ కుమార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):








వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ నియమితులు అయ్యారు. జిల్లా కేంద్రంలో పిఎస్ హెచ్ఎం (ఎల్ఎఫ్ఎల్) జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాపైన ఉన్న నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్లి పరిస్కారం చేస్తానని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గౌ""అధ్యక్షులు రామాంజనేయులు,ముఖ్య సలహాదారులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ మహిళా అధ్యక్షులుగా లక్ష్మి, మహిళా కార్యదర్శిగా లీలావతి, కోశాధికారిగా మంజు శ్రీ,పై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములు,శంకర్, ప్రవీణ్,బాబ్యై,రత్నం,శ్రీనివాస్ రెడ్డి, మహేందర్,చంద్రయ్య,ఉస్మాన్ అలీ,నర్సింలు,శివప్ప,అంజిలప్ప ఉన్నారు.

# మండల పంచాయతీ అధికారికి సమ్మె నోటీస్ ఇచ్చిన గ్రామపంచాయతీ కార్మికులు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కానికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి బకాయి వేతనం చెల్లింపులు ప్రక్రియ జరుగుతుందని ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని పంచాయతి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా 25 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన తర్వాత ప్రకటించడంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనంలకై 2025 – 2026 సంవత్సరం వరకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో కార్మికుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర సంకృతి పెరిగిందని ఆయన అన్నారు. పంచాయతి సిబ్బంది బకాయిన వేతనాలు చెల్లించాలని వేతులను బడ్జెట్లో కేటాయించారు కేటాయించాలని స్క్రీన్ పైన ధర వేతనాలు చెల్లింపులకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాబోయే కాలంలో రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని శుభాకాంక్షలు తెలుపుతూ అన్నారు. ఈ వేడుకలలో కుల్కచర్ల యువజన కాంగ్రెస్ నాయకులు భీంభాస్కర్, గుండా బాలకృష్ణ,సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,కుసుమ సముద్రంపుర బాబు,బక్కని శ్రీను,బొంరెడ్డి పల్లి మొగులయ్య, గోపాల్ నాయక్,బాల్య నాయక్, జానీ నాయక్ ఉన్నారు.

# నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 4)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అథితులుగా హాజరైన డిజీఎం దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఏజీఎం గుత్తికొండ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు చిన్నతనం నుండే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధనను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ వేడుకలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, గీత, కల్పన, నాగరాజు, సుమన్, ఏఓ రహీముద్దీన్, కో ఆర్డినేటర్లు సింధు, ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సేవా కార్యక్రమాల్లో షేక్ సత్తార్ సాహెబ్

ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతి నిది ఏప్రిల్ 4)శుక్రవారం రోజు దూదేకుల సంఘం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్, మనవడు చిరంజీవి ఐదీన్ పుట్టినరోజు సందర్భంగా మా కేర్ కన్సర్న్ సేవా సంస్థ సహాయ కార్యక్రమాల్లో భాగంగా అల్లాహు తలా కల్పించిన అవకాశంతో మా పెద్ద కూతురు జారినా షాహిన్ అల్లుడు అక్బర్ బాబు మరియు చిన్న కూతురు సబీహా షాహీన్ అల్లుడు షరీఫ్ వారి సపోర్టుతో బేగంపేటలోని వికలాంగుల (దృష్టిలేని) హోం లోని 20 మంది అనాథ విద్యార్థులకు సరిపడ చికన్ బిర్యాని తినిపించడం జరిగినది.








# తెలంగాణ ఉద్యమ నేత మారేపల్లి కుమార్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 4)సూర్యాపేట:

తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపల్లి కుమార్ 39 వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కాసర బాధ రోడ్డు లోని అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి,గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బంటు సందీప్, వాసు, మహేందర్, మహేష్, వరుణ్, అఖిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ లో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 04 (ప్రజాగొంతుక):



కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో రూ. 60 లక్షల 70 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. డివిజన్ లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చలివేంద్రం..ఏర్పాటు

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 4)పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయ ముందు శుక్రవారం గ్రామపంచాయతీ ద్వారా,చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సతీష్ కు మార్, ఆర్ ఐ శరత్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నయీమ్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సింగపురం ఇమాన్యుల్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగపురం దయాకర్

ప్రజా గొంతుక/ స్టేషన్ ఘన్పూర్ /ప్రతినిధి




:స్టేషన్ ఘనపూర్ నియోజవర్గం ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు సింగాపురం ఇమాన్యుల్ రాజ్ కు పుట్టినరోజు వేడుకలు సింగపురం దయాకర్ ఆధ్వర్యంలో జరిగాయి అనంతరం కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి బానసంచలు పేలిచి,అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సింగపురం దయాకర్ టీం. అనంతరం స్టేషన్ఘన్పూర్ ఎంపీటీసీ ఫోరంల అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ.... వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల,జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది. అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని సంవత్సరం రాబోయే జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు మనసుతో కోరుకుంటూ,రంగురంగుల పువ్వులు విరిసేది వసంతంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చేది నీ స్నేహమే అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం. ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



# డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, ఏప్రిల్ 4 (ప్రతినిధి):ప్రజా గొంతుక



శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి ఆర్థికంగా వెనుకబడినపుడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కీలకపాత్ర పోషిస్తాయి. ఉచిత విద్య ద్వారా సమాన అవకాశాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటు చేసింది," అని అన్నారు. ఈ కళాశాల ప్రాంతీయ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, వారి విద్యార్హతలను మెరుగుపరిచే గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, నార్సింగి మార్కెట్ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ హీమ బిందు, అధ్యాపక సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పేదల పక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వం....

## మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం లోని అలింపూర్ గ్రామం లో అలింపూర్ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అద్వర్యం లో సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌక ధరల దుకాణల లో సన్న బియ్యం పంపిణి ప్రతిష్టత్మాకంగా ప్రారంభించి పేదల మనసులు గెలిచుకున్నరన్నారు. ఉరూర సన్న బియ్యం పండుగలు జరుగుతున్నాయని అన్నారు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చోరువా తో ఊరురా అభివృద్ధి పనులు జరుగుతున్నాయాన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్ ఉపాధ్యక్షులు పాపయ్య,యాదగిరి కొడవటూర్ దేవస్థాన కమిటీ డైరక్టర్ మంతపురి రాములు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెదపాటి కరుణాకర్,పరమేశ్వర్, గందమల శ్రీనివాస్ ఎలికట్టే పుష్ప మైనారిటీ నాయకులు నజీర్ డీలర్ ఐలమ్మ కనకయ్య, పంచాయితీ కార్యదర్శి రేవతి కారోబార్ మురళి, గ్రామస్థులు నర్సిములు, యాదయ్య, దాసు కరుణాకర్, బాలసిద్దులు, బాలయ్య సుధాకర్ పాల్గొన్నారు.



# రాజ్యాంగన్నీ రక్షించుకోవడం మన బాధ్యత...

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

### కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చెయ్యబోతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో పాదయాత్రగా తిరుగుతూ కేంద్రప్రభుత్వం బీజేపీ రాజ్యాంగం పై చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ రాజ్యాంగన్నీ రక్షించుకోవడం మన బాధ్యతగా తీసుకొని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతం చేసేదిశగా ప్రతి ఒక్కరు మరియు గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు ప్రతిఒక్కరు కృషిచేయాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డికోరారు. ఈ కార్యాక్రమానికి కోఆర్డినేటర్ గా వచ్చిన ఆగంరెడ్డి తో కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ కిసాన్ సెల్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం .....



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 04 (ప్రజాగొంతుక): ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ,పరాల శేఖర్ జి , సుభాష్ చందర్ జీ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ , చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ,ఇతర రాష్ట్ర ,నాయకులు పాల్గొన్నారు. .ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి నూతన జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, బలమైన నాయకత్వం ద్వారా పార్టీని పార్టీని ప్రాథమిక స్థాయిలో బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి,వసంత కుమార్ యాదవ్,మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి,నరేందర్ రెడ్డి,మనుభూషణ్, సీనియర్ నాయకులు సంజీవ్,నందు, అశోక్ ,నరేంద్ర ముదిరాజ్, బబ్లు సింగ్ , నరసింహారాజు ,కమలాకర్ రెడ్డి,నరసింహ చారి,విష్ణు, ఆంజనేయులు,మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ మరియు శేరిలింగంపల్లి పరిధిలోని రాష్ట్ర నాయకులు,డివిజన్ నాయకులు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ధనవంతులు తినే సన్న బియ్యం పేదలకు ఇందిరమ్మ ప్రజా రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందుబాటులోకి తెచ్చి, సన్న బియ్యం పంపిణి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని గోపాల్ నగర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందుబాటులో సన్నబియ్యం తేవడం జరిగిందని,ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన లో పేద ప్రజలకు సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు.ఇప్పుడు పంపిణీ చేస్తున్న ఇదే సన్న బియ్యం మార్కెట్లో కొనాలంటే కిలో రూ,50 నుంచి రూ,60 లు ధర ఉందన్నారు.ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ షాప్ ల ద్వారా పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది.ఎన్నికల హామీలో లేకున్నా పేద ప్రజల కోసం సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్వతం యాదగిరి,పస్తం పోచయ్య, వద్ది ఎల్లయ్య,సిరిపాటిరామదాస్,నాగభూషణం ,పిట్టల రాములు, చింతల కర్ణాకర్, జనార్ధన్, వల్లల సత్యనారాయణ,గంగర బోయిన ఐలయ్య,నీలజంపెయ్య,మామిడాల నరసింహులు, సోలా బాలరాజ్, మామిడాల నర్సింలు, , అనంతం,రేషన్ డీలర్ వల్లాల ప్రసన్న, అఖిల్ మాల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 04 (ప్రజాగొంతుక): ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు శ్రీ. చల్లా నరసింహ రెడ్డి గారి నేతృత్వంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం చేవెళ్ల శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిపిసిసి జనరల్ సెక్రటరీ, కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ.దుర్గం భాస్కర్ గారు, చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ శ్రీ.గుత్తా అమిత్ రెడ్డి గారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి మాదాపూర్ కార్పొరేటర్ శ్రీ. జగదీశ్వర్ గౌడ్ గారితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ. రాగం నాగేందర్ యాదవ్ గారు పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమం జరుగుతుందని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ల తదితరులు పాల్గొన్నారు.







# పోచమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

ప్రజాగొంతుక( పాపన్నపేట ఏప్రిల్ 4)పాపన్నపేట మండల పరిధిలోని కోడుపాక గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సంగప్ప, గురుమూర్తి గౌడ్, లింగ రెడ్డి,కిష్టయ్య, రాజయ్య,నవీన్ గౌడ్, మల్లేశం, మాజీ ఎంపీటీసీ రాములు చారి,నాయకులు కాశినాథ్ రావు, శంకర్, దత్తు, వెంకటేశం, భూషణం,విఠలేశ్వర్, మహేందర్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.